క్లుప్తంగా

వైభవంగా హనుమంత సేవ



ఆత్మకూరు: పట్టణంలోని సుందరమ్మ కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. అంకురార్పణ పూజల అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని హనుమంత వాహనంపై సుందరంగా అలంకరించి గ్రామోత్సవానికి సిద్ధం చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో చేసిన అలంకరణ ఆకట్టుకుంది. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని మేళతాళాలు బాణ సంచా వేడుకల నడుమ వైభవంగా సాగింది.

బాధిత బాలికలకు ఆర్థిక సాయం



ఆత్మకూరు: కుటుంబ, ఆర్థిక సమస్యలతో ఇటీవల తల్లిదండ్రులు ఆత్మహత్యకు పాల్పడడంతో అనాథలైన ముగ్గురు బాలికలకు వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్ జే ప్రణీత్ సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామానికి చెందిన బొగ్గవరపు రమణయ్య, సుగుణమ్మ ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్యహత్యకు పాల్పడ్డారు. వారికి ముగ్గురు ఆడ పిల్లలు. అనాథలైన ఆ పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకమైంది. డాక్టర్ జే ప్రణీత్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున రూ.10 వేలు ఆర్థిక సాయం ఆడ పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన గుమ్మడి ప్రేమ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన యువత



వింజమూరు (ఉదయగిరి): వింజమూరు రజక వీధికి చెందిన పలువురు యువకులు సోమవారం సాయంత్రం ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ సీఎం కూడా 58 నెలల పాలనలో 2.5 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన కొండయ్య, రాము, శేషు, అంజి, తిరుమల, మధు, శ్రీకాంత్, నాగభూషణం, శ్రీను, వెంకటేష్, తదితరులున్నారు.

మద్యం స్వాధీనం

సీతారామపురం (ఉదయగిరి): అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తున్న కె.వెంకటేశ్వర్లును మండలంలోని మారంరెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద అక్రమంగా ఎస్సై అనూష సోమవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేకపాటి కుటుంబ సభ్యుల ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి కుటుంబ సభ్యులు

ఉదయగిరి: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో సోమవారం రాత్రి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు మేకపాటి అభినవ్‌రెడ్డి, కోడలు నిహారిక, ఇతర బంధువులు స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలు మేకపాటి అభినవ్‌రెడ్డి దంపతులకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలో మొదటి సారిగా మేకపాటి కుటుంబ సభ్యులు ఉదయగిరి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అంతకుముందు ఖాన్‌సావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మూలె వినయ్‌రెడ్డి, గడియాల్చి ఎస్దాని, ముర్తుజాహుస్సేన్, ఖిల్జీ సలీం, ఎండీ సలీం, వెంగళరెడ్డి, తదతరులున్నారు.

ఆకతాయి చర్యలకు చెట్లు దగ్ధం

వరికుంటపాడు: మండలంలోని కనియంపాడు పొలాల కట్టవలకు ఆకతాయిలు సోమవారం నిప్పు పెట్టారు. దీంతో మంటలకు గాలి తోడవడంతో మంటలు ఎగసి పడుతూ ఎండు గడ్డి, చెట్లు దగ్గమవుతున్నాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు.

కృషీవలుడు రాజన్న

రాజన్న చేసిన భగీరథ యత్నం ఫలించింది. ఈ ఏడు పంట పోతుందని నిర్వేదంలో మునిగిపోయిన జలదంకి అన్నదాతల్లో ఆనందాలు నింపారు. గతేడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో జిల్లా జలనిధి సోమశిలలో నీటి నిల్వలు తక్కువగా ఉండడంతో ఐఏబీ తీర్మానం ప్రకారం నిర్దేశించిన ఆయకట్టుకు మాత్రమే నీటిని విడుదల చేశారు. అయితే రైతులు వర్షాలు కురుస్తాయనే ఆశలో నార్లు పోసి నాట్లు వేసుకున్నారు. పొట్టదశలో సాగు నీరందక ఎండే పరిస్థితి వచ్చింది. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నేరుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసి పరిస్థితిని వివరించి, కావలి కాలువ ద్వారా అదనంగా నీటిని అందించి సుమారు పదివేల ఎకరాల్లో పంట పండించారు. పంట చేతికందడంతో అన్నదాతల కుటుంబాల్లో ఆనందం తాండవిస్తోంది.

రాజన్న భగీరథయత్నం.. ఫలించిన పంట

- కావలి కాలువకు అదనంగా 1.5 టీఎంసీల సాధన
- 10 వేల ఎకరాల్లో రూ.680 కోట్ల ధాన్యం దిగుబడి
- అన్నదాతల కుటుంబాల్లో వెల్లివిరిస్తున్న ఆనందం

ఉదయగిరి: అన్నదాతల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పాలన సాగుతోంది. సోమశిల జలాశయం పరిధిలో ఈ ఏడాది నీటి నిల్వల కొరతతో కావలి కాలువ కింద రైతులు సాగు చేసిన వరి పైరు పొట్ట దశలో నీరు లేక ఎండే ప్రమాదం వచ్చింది. ఆయకట్టు చివర ఉన్న జలదంకి మండలం రైతులు నష్టపోయే పరిస్థితి ఉత్పన్నమైంది. ఈ క్రమంలో మేకపాటి రాజాగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి అన్నదాతల పరిస్థితి తీసుకెళ్లారు. వెంటనే సీఎం స్పందించి జలాశయం నుంచి 1.5 టీఎంసీలు అదనంగా కావలి కాలువకు కేటాయించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కావలి కాలువ పరిధిలో ఉన్న ఆత్మకూరు, ఉదయగిరి, కావలి నియోజకవర్గాలకు చెందిన 15 వేల ఎకరాల వరి పంట ఎండకుండా రైతుల చేతికి అందింది. ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గం పరిధిలో ఉన్న జలదంకి మండలం రైతులకు చెందిన 7 వేల ఎకరాలకు వరి పంట పండింది. రైతులు పంట నూర్పిడులు చేస్తున్నారు. సాగు చేసిన వరిపై ఆశలు వదులుకున్న దశలో పట్టు వదలని విక్రమార్కుడి వలే మేకపాటి రాజన్న పట్టుపట్టి నీరు సాధించి రైతుల చెంతకు ధాన్యం చేరువ చేయడంలో కీలక పాత్ర వహించి అన్నదాతల పాలిట ఆపద్బాంధవుడు అయ్యారు.

రాజన్న కృషితో రూ.3 లక్షల ఆదాయం



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు పరుసు మస్తాన్. ఈయనది జలదంకి మండలం జువ్వి చెట్టుపాళెం. తనకున్న ఏడు ఎకరాల్లో వరి సాగు చేశారు. కావలి కాలువకు నీరు సక్రమంగా రాకపోవడంతో పొట్ట దశలో ఉన్న వరికి నీరు అందక ఎండే పరిస్థితి వచ్చింది. సుమారు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టాడు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి చొరవతో కావలి కాలువకు అదనంగా నీరు విడుదల చేయడంతో పంట చేతికందింది. పెట్టుబడి ఖర్చు పోను రూ.3 లక్షలు మిగిలింది. ఆశలు వదులు కున్న దశలో పంట చేతికందడం చాలా సంతోషంగా ఉందని రాజన్న చేసిన మేలు మరిచిపోలేమని చెబుతున్నాడు.



జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పొలాల్లో వరి ధాన్యం విక్రయిస్తున్న దృశ్యం

నాడు దుర్భిక్షం.. నేడు సుభిక్షం

చంద్రబాబు ఐదేళ్ల పాలనలో సోమశిల జలాశయం పరిధిలో పంటలు పండిన దాఖలాలు లేవు. కరువు కాటకాలతో రైతులు అల్లాడిపోయారు. జగన్ సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు సుభిక్షంగా కురిశాయి. సోమశిల ఆయకట్టు కింద నాలుగేళ్ల పంటలు పండాయి. అయితే ఈ ఏడాది వర్షాలు తక్కువ కావడంతో ప్రాజెక్టులోకి తగినంత నీరు రాలేదు. అయిన అందుబాటులో ఉన్న సాగు నీరు కొంతమేర పొలాలకు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో కావలి కాలువకు 3 టీఎంసీలు కేటాయించారు. ఈ నీరు కావలి కాలువ మొదట్లో ఉన్న ఆయకట్టు రైతులకు సరిపోయేది. కాలువ చివర ఉన్న జలదంకి రైతులు సాగు చేసిన వరి పైరికి నీరు అందక ఎండే ప్రమాదం వచ్చింది. రాజగోపాల్‌రెడ్డి చొరవతో కావలి కాలువకు అదనంగా 1.5 టీఎంసీలు నీరు రావడంతో సుమారు ఏడు వేల ఎకరాల వరి ధాన్యం రైతుల చేతికి అందింది. అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

ఐదు ఎకరాల పంట పండింది



ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఐదు ఎకరాల వరి సాగు చేశాను. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు కావలి కాలువకు నీరు రాకపోవడంతో పైరు ఎండే పరిస్థితి వచ్చింది. ఇక పైరు ఆశ వదులుకున్నాను. మేకపాటి రాజారెడ్డి కృషితో కాలువకు నీరు వచ్చి పంట పండింది. ఖర్చులు పోనూ రూ.2 లక్షలు ఆదాయం వచ్చింది.

– ఇందూరు హరిబాబు, బ్రాహ్మణక్రాక, జలదంకి మండలం

సీఎం సహాయం మరవలేం



కాలువకు నీరు వస్తుందనే ఆశతో వరి పైరు సాగు చేశాం. కానీ కాలువ చివర ఆయకట్టు కావడంతో నీరు అందలేదు. పొట్ట దశలో పైరు ఎండిపోయే ప్రమాదం వచ్చింది. రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అదనంగా 1.5 టీఎంసీలు నీరు కేటాయించడంతో పంట చేతికందింది. సీఎం రుణం మరవలేం. రాజారెడ్డి చేసిన సహాయం జలదంకి మండల రైతులు మరవలేరు.

– గడ్డం గోపాల్‌రెడ్డి, రైతు, బ్రాహ్మణక్రాక



పండిన ధాన్యం గురించి ఆరా తీస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (ఫైల్)

నాకు ఎంతో ఆనందాన్నిచ్చింది

రైతులు ఏడాదికొకసారి పండే పంట కోసం ఏడాదింతా కష్టపడతారు. కానీ ఆ పంట చేతికందక, కళ్ల ఎదుటే ఎండే పరిస్థితి వస్తే వారి బాధ వర్ణాతీతం. అలాంటి పరిస్థితి ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న జలదంకి మండల రైతులకు వచ్చింది. రైతులు సమస్యను నా దృష్టికి తీసుకరావడంతో పలుమార్లు అధికార్ల దృష్టికి తీసుకెళ్లాను. అయినా పని కాలేదు. వ్యవసాయశాఖ మంత్రి కాకాణి సహకారంతో సీఎం దృష్టికి తెసుకెళ్లి 1.5 టీఎంసీలు ఆదనపు జలాలు సాధించాం. ఫలితంగా జలదంకి మండలంలో సాగులో ఉన్న వరి పైరు రైతుల చేతికి అందింది. రైతులు వరి కోతలు చేస్తున్నారు. ధాన్యం వారి చేతికి అందింది. ఇది నా జీవితంలో ఎంతో ఆనందాన్నిచ్చింది. సుమారు రూ.680 కోట్లు విలువ చేసే ధాన్యం రైతులకు దక్కడం నాకు సంపూర్ణ తృప్తినిచ్చింది.

– మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఖాళీ అవుతున్న టీడీపీ



విశ్వనాథరావుపేట మాజీ సర్పంచ్ శ్రీదేవి, ఉదయ్ కుమార్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న చెన్నాయపాళెం టీడీపీ నాయకులు

- క్రియాశీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరిక

కావలి : కావలి నియోజకవర్గంలో టీడీపీ ఖాళీ అవుతోంది. ఊర్లకు ఊర్లు భారీ సంఖ్యలో గతంలో టీడీపీలో క్రియాశీలకంగా పని చేసిన ఆ పార్టీ నేతలు వైఎస్సార్‌సీపీకి జైకొడుతున్నారు. కావలిలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని ఆయన సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. సోమవారం బోగోలు మండలం విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సాతుపాటి శ్రీదేవి, మాజీ తెలుగు యువత మండల అధ్యక్షుడు సాతుపాటి ఉదయ్‌కుమార్ సుమారు వంద కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి వీరిని సాదరంగా ఆహ్వానించారు. విశ్వనాథరావుపేటలో మంచి పట్టు ఉన్న సాతుపాటి ఉదయ్ కుమార్, శ్రీదేవి అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరడంతో టీడీపీకి గట్టి షాక్ తగిలింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న టీడీపీ పరిస్థితి తాజా వలసలతో పూర్తిగా ఉనికి కోల్పోయే పరిస్థితి నెలకొంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, విశ్వనాథరావుపేట నాయకులు పాశం రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నాయపాళెం నుంచి భారీగా చేరికలు

కావలి మండలం చెన్నాయపాళెంకు చెందిన పలువురు టీడీపీ నేతలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నాటి చలపతిరావు, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు నివాళి



వరికుంటపాడు: మండలంలోని తోటలచెరువుపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత షేక్ ఖాజావలి (65) అనారోగ్యంతో సోమవారం వేకువజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలి అహ్మద్, సర్పంచ్ మౌలాలి, ఎంపీటీసీ పి.లక్ష్మమ్మ, సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి యర్రా ఓబయ్య నాయకులు ఎం.తిరుపతినాయుడు, ఎం.శ్రీనివాసులు, బి.మురళీ, బి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఉదయగిరి: పట్టణంలోని బెస్తకాలనీకి చెందిన సోమనబోయిన రవి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు గానుగపెంట ఓబుల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందించారు.

ఎన్ని కూటములు వచ్చినా మళ్లీ జగనే సీఎం

- ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి పనులు
- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని, ప్రజలందరూ ఇదే కోరుకుంటున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిరమన, మదారాబాద్, మామిడిచెట్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరమన సచివాలయ పరిధిలో రూ.13.78 కోట్ల సంక్షేమం కింద అందజేశారని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రత్యేకంగా రూ.22.5 లక్షలు అభివృద్ధి పనులు చేశామన్నారు. 374 మంది రైతులకు సంబంధించి సుమారు 1300 ఎకరాల్లో భూముల సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. జగనన్న లేఅవుట్ ద్వారా 117, సొంత స్థలం కలిగిన వారికి 14 మందికి గృహ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశామన్నారు. వైఎస్సార్ జలకళ ద్వారా అత్యధికంగా 46 బోర్లు వేశామన్నారు. గ్రామంలో వాటర్ స్టోరేజ్ నిర్మాణం, రూ.2.50 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణాలు, సైడ్ కాలువలు, గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేస్తామని వివరించారు. 2014లో ప్రజలను మోసం చేసిన కూటమి మళ్లీ 2024లో ప్రజలను మోసం చేసేందుకు జత కట్టాయని, వారికి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. వచ్చే ఐదేళ్లలో చిరమన అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని, ప్రస్తుతం మిగిలిన అభివృద్ధి పనులన్నీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వమని ప్రజలను కోరారు.

ఎమ్మెల్యేకు బ్రహ్మరథం

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి చిరమనలో వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మరథం పట్టారు. చిరమనలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రచార రథంపై ఉన్న ఎమ్మెల్యే మేకపాటికి గజపూల మాలతో సత్కరించి తమ గ్రామంలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, నాయకులు షేక్ జిలానీ, గోడా భాస్కర్ రెడ్డి, కంచర్ల రవి, కోటిరెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని, మాజీ కో ఆప్షన్ రియాజ్ అహ్మద్, సింగారెడ్డి రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వైపే ప్రజాపక్షం

- ప్యాకేజీల ప్రలోభాలతో పార్టీ మారే వారితో నష్టం లేదు: విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: కొంత మంది ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేసి ప్యాకేజీలతో పార్టీల్లో చేర్చుకుంటూ తమ బలం పెరిగిందని ప్రతిపక్ష నాయకులు ఊహల్లో తేలియాడిపోతున్నారని, అయితే ప్రజాపక్షం మాత్రం జగనన్న వైపే ఉన్నారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలం చిరమనలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి మీడియాతో మాట్లాడారు. టీడీపీ అభ్యర్థిని ఏడాది క్రితమే నిర్ణయించినా.. నెల రోజుల క్రితం ఎంపీ అభ్యర్థి నుంచి ప్యాకేజీ రావడంతో ప్రచారాలు సాగిస్తున్నారన్నారు. ఆయన తీసుకున్న ప్యాకేజీలను అక్కడక్కడ అందజేస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు వారు పార్టీ కండువా కప్పించుకున్న వారంతా గత ఎన్నికల్లో టీడీపీకి పనిచేసిన వారేనన్నారు. ఇటువంటి వారి వల్ల నష్టమేమి లేదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీలోకి వెళ్లిన వారంతా మళ్లీ తిరిగి వస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎవరెంత ప్యాకేజీ తీసుకున్నారో ప్రజలనే కాదు చిన్న పిల్లలను అడిగినా కూడా చెబుతారన్నారు.

సంక్షేమాల ప్రదాతను గెలిపించండి



ఆత్మకూరు: 12వ వార్డు పరిధిలో ప్రచారం..



15యుడిజి41: వెంకటంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



వరికుంటపాడు: కరపత్రాలు అందజేస్తున్న అలీఅహ్మద్



ఆత్మకూరు : 11 వార్డులో..

ఆత్మకూరు : రాష్ట్రంలో నాలుగున్నరేళ్లకుపైగా అన్ని వర్గాల ప్రజలకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమాల ప్రదాత సీఎం వైఎస్ జగన్ మోహన రెడ్డి పరిపాలనను మరోసారి అధికారంలోకి తెచ్చుకుందామని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను దీవించాలని పార్టీ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు. పట్టణంలోని 11, 12 వార్డుల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తల్లి మణిమంజరి, మహిళా కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్ నేతృత్వంలో 12వ వార్డు పరిధిలో, దళితకాలనీల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు.

విక్రమన్నకు ఓటు..అభివృద్ధికి చోటు

సోమశిల: ఆనం పదేళ్లలో చేసిన పనులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కేవలం రెండేళ్లలో పూర్తి చేసి చూపించాడని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండలంలోని ఆమనిచిరువెళ్లలో సోమవారం జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, స్థానిక సర్పంచ్ నల్లనూకల లక్ష్మమ్మ, అనంతసాగరం సర్పంచ్ శోభ, బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన

చేజర్ల: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని టీకేపాడులో జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య, యనమదల సర్పంచ్ సుందరరామిరెడ్డి, బోడిపాడు మాజీ సర్పంచ్ బి మాలకొండారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

జగన్‌వైపు జనం

ఆత్మకూరురూరల్: సంతలో పశువులను కొన్నట్టుగా టీడీపీ అభ్యర్థి వైఎస్సార్‌సీపీ వారిని కొనుగోలు చేసి సంబర పడుతున్నారని, కానీ జనబలం జగన్ వైపే ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని వాశిలిలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేణుంబాక విజయసాయిరెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మీ, జేసీఎస్ కన్వీనర్లు వల్లభనేని రాజేంద్ర, సొసైటీ అధ్యక్షులు సానా వేణుగోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, బోయలచిరివెళ్ల, పమిడిపాడు సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, సతీష్ నాయుడు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి

దుత్తలూరు: మంచి చేసే ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం మండలంలోని వెంకటంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ పెరుమాళ్ల సుజాత, సొసైటీ డైరెక్టర్లు ఉండేల దశరథరామిరెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు రామిరెడ్డి వెంకటరెడ్డి, కందుల జనార్ధన్‌రెడ్డి, మడతల పద్మారెడ్డి, దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి తదితరులు ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆశీర్వదించి ఫ్యాను గుర్తుపై ఓటేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

వరికుంటపాడు: మండలంలోని ఇస్కపల్లి, యర్రంరెడ్డిపల్లి గ్రామాలలో సోమవారం మాజీ ఏఎంసీ చైర్మన్ అలీఅహ్మద్, నాయకుడు మందలపు తిరుపతినాయుడు వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.



ఆమనిచిరువెళ్లలో ..



టీకేపాడులో ప్రచారం చేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి



ఆత్మకూరురూరల్: వాశిలిలో..

వలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా



ఆత్మకూరు 23వ వార్డు సచివాలయ వలంటీర్లు రాజీనామాలు చూపుతున్న దృశ్యం



చేజర్ల: రాజీనామా చేసిన వలంటీర్లు

ఆత్మకూరు: ప్రతిపక్ష టీడీపీ అవమానకరంగా మాట్లాడి తీవ్ర మానసిక ఇబ్బందులకు గురి చేస్తోందని, స్వచ్ఛందంగా రాజీనామా చేసి జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తామని పలువురు వలంటీర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 23 వార్డు నెల్లూరుపాళెం సచివాలయంలో పనిచేస్తున్న 12 మంది వలంటీర్లు సోమవారం రాజీనామాలు మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లాకు అందజేశారు.

47 మంది వలంటీర్లు ..

చేజర్ల: మండలంలో పలు గ్రామాలకు చెందిన 47 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని చేజర్ల, పెరుమాళ్లపాడు, బోడిపాడు, గొల్లపల్లి, ఎన్వీ కండ్రిక, ఏటూరు, పాడేరు, మాముడూరు, మడపల్లికి చెందిన వలంటీర్లు రాజీనామాలను ఎంపీడీఓకు అందజేశారు. ప్రతి పక్షాల స్వార్థానికి తమను పక్కన పెట్టడం బాధాకరమన్నారు.

మూకుమ్మడి రాజీనామా

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు సచివాలయం పరిధిలోని వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఆత్మకూరు ఎంపీడీఓ అధికారులను కలిసి రాజీనామా పత్రాలు అందజేశారు. టీడీపీ వేధింపుల నుంచి విముక్తి లభించిందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జగనన్నను మళ్లీ సీఎంను చేసేందుకు ప్రజాక్షేత్రంలో స్వేచ్ఛగా తిరిగి కృషి చేస్తామన్నారు.

వలంటీర్ల రాజీనామా

సంగం: ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారని, ఆ అవకాశం దూరం టీడీపీ ఓటమి లక్ష్యంగా పని చేస్తామంటూ సంగంకు చెందిన 9 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. తాము ఎక్కడకు వెళ్లినా.. వ్యక్తిగత పనుల కోసం వెళ్లాలన్నా.. టీడీపీ వర్గాలు వెంటాడి వేధిస్తున్నాయని, ఇక నుంచి స్వేచ్ఛగా జగనన్న విజయం కోసం పనిచేస్తామన్నారు.



ఆత్మకూరురూరల్: రాజీనామా పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన వలంటీర్లు